తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
20 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 322
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు



ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం
- మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం
- కెసిఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్



**తరంగాలు-మహబూబాబాద్,**

ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంల ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని -మిగతా 2 లో



## కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

- అన్నివర్గాలను మోసం చేసిన ఘనత
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**తరంగాలు-హైదరాబాద్,**

కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు -మిగతా 2 లో



## సిఎం రేవంత్ గ్యారెంటీలకే గ్యారెంటీ

- పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే
-మోడీ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారు
-మానుకోట సభలో మంత్రి సీతక్క వెల్లడి

**తరంగాలు-మహబూబాబాద్,**

సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని మంత్రి సీతక్క తెలిపారు. పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని అన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభకు -మిగతా 2 లో

# ముగిసిన తొలి విడత పోలింగ్

- 102 లోక్‌సభ స్థానాలలో పోలింగ్
- 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదు
- ఓటేసిన హీరోలు, రాజకీయనేతలు, ప్రముఖులు
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
- రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
- మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్
- మణిపూర్ పోలింగ్‌లో ఊహించని సంఘటన
- పోలింగ్ బూత్ వద్ద దుండగులు తుపాకులతో కాల్పులు
- ప్రాణ భయంతో పరుగులు తీసిన ఓటర్లు
- నాగాలాండ్‌లో ఆరు జిల్లాలో జీరో పోలింగ్




**తరంగాలు-న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 102 లోక్ సభ స్థానాలకు గాను నిర్వహించిన తొలి దశ పోలింగ్ సాయంత్ర 6 గంటలకు ముగిసింది. 21 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఎన్నికలు -మిగతా 2 లో



## హిందూపురంలో బాలకృష్ణ నామినేషన్

### భారీగా తరలివచ్చిన అభిమానులు

**తరంగాలు- హిందూపురం**

అసెంబ్లీ స్థానానికి టీడీపీ అభ్యర్థి, సినీనటుడు నందమూరి బాలకృష్ణ నామినేషన్ వేశారు. మూడోసారి హిందూపురం నుంచి పోటీ చేస్తున్న ఆయన శుక్రవారం సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటి నుంచి భార్యతో కలిసి నామినేషన్ కు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆర్వో కార్యాలయం వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్వో కార్యాలయంలో ఎన్నికల అధికారికి -మిగతా 2 లో

## దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

- భారీ వర్షానికి దుబాయ్ అతలాకుతలం
- ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం
- వర్షపునీటితో నిండిపోయిన రహదారులు
- నాలుగు రోజులు గడుస్తున్నా దయనీయ పరిస్థితులు



**తరంగాలు-దుబాయ్**

గత మంగళవారం కురిసిన భారీ వర్షానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అతలాకుతలం అయింది. ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం కురిసింది. ఏడాదిన్నర వర్షమంతా కొన్ని గంటల్లోనే కురిసి దుబాయ్‌ను -మిగతా 2 లో



## ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు

### వద్దని చెప్పినా వాళ్లు మళ్లీ వస్తున్నారు

### ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

**తరంగాలు-అమ్రోహా,**

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పై ప్రధాని నరేంద్ర మోదీ పలు వ్యాఖ్యలు చేశారు. గత ఎలక్షన్లలో ప్రజలు వారిని తిరస్కరించినా.. వారు మళ్లీ తమకు ఓటు వేయాలంటూ ప్రజల ముందుకు వస్తున్నారంటూ ఆయన అన్నారు. యూపీలోని అమ్రోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు బీజేపీపై దాడి చేసి.. బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపుల బుట్టను మోస్తున్నాయని మోదీ ఆరోపించారు. ప్రజలు తమ పార్టీవైపే ఉన్నారంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. -మిగతా 2 లో



## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే

**తరంగాలు-ఖమ్మం**

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. మోదీ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది తెలంగాణ బీజేపీ. జాతీయ పెద్దలతో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రోడ్‌షోలో కేంద్ర -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

## కెసిఆర్, మోడీ

# తెలంగాణను దోచుకున్నారు


(మొదటి తరువాయి)

అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఇచ్చన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస- భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ముగిసిన తొలి విడత పోలింగ్

(మొదటి తరువాయి)

అయితే ఈ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. పశ్చిమబెంగాల్ లో అత్యధికంగా 77.57 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. బీహార్ లో అత్యల్పంగా 46.32 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈ తొలి విడతలో గతంలో కంటే ఎక్కువగానే పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల్లో 8 మంది మంత్రులు, 2 మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. మొత్తం 1625 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1625 మందిలో 1491 మంది పురుషులుండగా..134 మంది మహిళలున్నారు. ఇక ఓటర్లలో 8.4 కోట్ల మంది పురుషులు, 8.23 కోట్లమంది మహిళలు ఉండగా.. 11,371 మంది ట్రాన్స్ జెండర్లున్నట్లు ఈసీ వివరించింది. వీరిలో 35.67 లక్షలమంది ఓటర్లు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. 14.14 లక్షల మంది 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఉన్నారని, 13.89 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని.. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునే వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ కై ఈసీ 87 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 18 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుండగా.. సమస్యాత్మకమైన ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటలకే పోలింగ్ పూర్తికానుంది. ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు




చేరుకుంటున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ లో ఉన్న పోలింగ్ బూత్ కు చేరుకున్న ఆయన ఓటు వేసి.. మీడియాతో మాట్లాడారు. "ఓటు వేయడం మన విధి, హక్కు కూడా. ఓటింగ్ ద్వారా వచ్చే ఐదేళ్లపాటు మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాం అందుకే అందరూ ఓటు వేయాలి. ఈరోజు నేను చేసిన మొదటి పని ఓటు వేయడమే" అని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన తర్వాత %=ూ% చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న తొలివిడత లోక్ సభ ఎన్నికలలో సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకుని.. ఓటు అనే అస్త్రంతో మీ నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. పళనిస్వామి సేలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే తమిళనాడు మాజీ సీఎం రామాంతపురంలో ఓటు వేయగా.. సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్, శివకార్తికేయన్ చెన్నైలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నేత చిదంబరం శివగంగలో, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఉత్తుపట్టిలో, మాజీ గవర్నర్ తమిళిసై సాలిగ్రామంలో, నటుడు అజిత్ కుమార్, ధనుష్, ప్రభు గణేశన్ చెన్నైలో ఓటేశారు. రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ జయపురలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. సద్గురు జగ్గీ వాసుదేవ్ కోయంబత్తూరులో, బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ హరిద్వార్ లో ఓటేశారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు.

# ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు

(మొదటి తరువాయి)

150 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ అయ్యిందని, అదేవిధంగా తమతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధికంగా సీట్లు గెలుచుకుంటామని ఆయన అన్నారు. అయితే, యూపీలో మొత్తం 63 స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇటు కాంగ్రెస్ పార్టీ 17 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే, గత పార్లమెంటు ఎలక్షన్లలో కూడా సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. అయితే, ఎక్కువ సీట్లు సాధించలేకపోయాయి. ప్రస్తుత యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ కూడా ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్స్ అనంతరం ఆయనను ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇద్దరు యువరాజుల జంట సంచరిస్తోందని, తమ సినిమా షూటింగ్ జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఈరోజు తొలి విడత పోలింగ్ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద వేడుకకు ఇది పెద్ద రోజు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఓటర్లందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా మొదటిసారి ఓటు వేయబోతున్న మన యువత ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, తప్పకుండా ఓటు వేయాలని కోరారు. 2024 లోక్‌సభ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు అని ప్రధాని అన్నారు. ఈ ఎన్నికల్లో మీ ప్రతి ఓటు భారతదేశ భవితవ్యాన్ని నిర్ధారిస్తుంది. గ్రామాలు, పేదల కోసం బీజేపీ పెద్ద దృక్పథంతో, పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. కానీ ఇండియా కూటమిలోని ప్రజల శక్తి అంతా గ్రామాలను, గ్రామీణ ప్రాంతాలను వెనుకబడి ఉండేలా చేస్తుంది. అమ్రోహా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాలు ఈ మనస్తత్వం నుండి అతిపెద్ద నష్టాన్ని చవిచూశాయి. దేశంలో టెక్స్‌టైల్ పరిశ్రమను ప్రోత్సహించేందుకు బీజేపీ ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్కును నిర్మిస్తుందన్నారు. అమ్రోహా గార్మెంట్ పరిశ్రమ కూడా దీని నుండి ప్రయోజనం పొందుతుంది. ఇది మరింత ఎక్కువ ఉపాధిని సృష్టిస్తుంది. ఇక్కడి మిత్రులు కూడా బిజెపి ప్రభుత్వ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ముద్రా యోజన ప్రయోజనాలను పొందుతున్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వంలో ఏం జరిగినా అది కేవలం ట్రైలర్ మాత్రమే. ప్రస్తుతం మనం యూపీని, దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. చెరుకు రైతుల గురించి సీఎం యోగి ఆందోళన చెందుతున్నారని ప్రధాని అన్నారు. అమ్రోహా చెరకు రైతులు ఇంతకుముందు చెల్లింపుల కోసం ఎంతగా వేధించారో ఎన్నటికీ మరచిపోలేరు. కానీ నేడు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో చెరుకు కొనుగోలుతోపాటు రికార్డు స్థాయిలో చెల్లింపులు జరుగుతున్నాయి. ఎస్పీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అమ్రోహా చెరకు రైతులకు సగటున ఏడాదికి రూ.500 కోట్లు మాత్రమే చెల్లించేవారు. అయితే యోగి జీ ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం చెరుకు రైతులకు సుమారు రూ.1.5 వేల కోట్లు చెల్లించారు. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ శాశ్వత ఇల్లు లభిస్తుందని ప్రధానిని ఉద్దేశించి అన్నారు. ఇది మోదీ హామీ. ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లోకి వెళితే ఇంటింటికి, కుళాయి పథకంలో లబ్ధి పొందని ఇద్దరు నలుగురు వ్యక్తులు కనిపిస్తారని అన్నారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పై మోదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కేవలం

## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే

(మొదటి తరువాయి)

రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం, అభివృద్ధి కోసం ప్రజలు ఆశించారని.. బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారన్నారు. బిజెపి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని అన్నారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ లాంటి కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అయోధ్యలో రామ మందిరం ఏర్పాటు చేశామని చెప్పారు. త్రిపుల్ తలాక్ ఎత్తేశామని... మహిళలకు గౌరవం ఉండాలని చట్టాలు చేశామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉమ్మడి పౌర చట్టం తీసుకుని వస్తామని హామీ ఇచ్చారు. మళ్ళీ మోదీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేదరికం పోగడుతాం అన్నారని... దేశంలో పేదరికం పెరిగిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదరికం పోయిందని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ ఏం చేయబోతుందని చూస్తున్నాయని... అంతటి గౌరవాన్ని మోది హయాంలో వచ్చిందని వెల్లడించారు. ఆర్థిక స్థితిలో 11వ స్థానం నుంచి ఇప్పుడు 5 వ స్థానంలో ఉందన్నారు.

## కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

(మొదటి తరువాయి)

రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ.. అధికారంలోకి వచ్చాక అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఫిబ్రవరి 1 నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీల్లో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకుంటోంది. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్న హామీపై యూ టర్న్ తీసుకుంటూ.. టెట్ పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచింది. బల్మూరి వెంకట్ వంటి ఆ పార్టీ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. ఆ పార్టీ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశారు.

## హిందూపురంలో బాలకృష్ణ నామినేషన్

(మొదటి తరువాయి)

బాలకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మూడోసారి హిందూపురం నుంచి పోటీ చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఇచ్చిన మాటకు కట్టుబడుతారనే నమ్మకంతో ప్రజలు తనపై అభిమానం పెంచుకుంటున్నారని తెలిపారు.నాన్న ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి అడుగుపెట్టానని, అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మురికి కాలువలు నిర్మించానని వెల్లడించారు. కరోనా సమయంలోనూ ప్రజలకు అందుబాటు లో ఉండి పనిచేశానని పేర్కొన్నారు. అన్న క్యాంటిన్ ద్వారా ఉచితంగా అన్నదానం చేశామని బాలకృష్ణ వివరించారు. టీడీపీ – జనసేన – బీజేపీ కూటమిని తట్టుకునే శక్తి ఎవరికీ లేదని నందమూరి బాలకృష్ణ అన్నారు. హిందూపురంను ఏ విధంగా అభివృద్ధి చేశామో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న హిందూపురం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 20 నుంచి 30 సంవత్సరాలు రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. విద్య వైద్యం అన్ని విషయాల్లోనూ నష్టం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పెట్టేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని బాలకృష్ణ తెలిపారు. ఎన్టీఆర్ హయాంలోనే తూముకుంటలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేశామని బాలయ్య తెలిపారు. హిందూపురంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. టీడీపీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం సాయంత్రం హిందూపురానికి చేరుకున్నారు. ఈ సారి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధరాదేవి కూడా ఆయనతో పాటు ఆయన సతీమణి డమ్మి అభ్యర్థిగా నామినేషన పత్రాలు అందజేయనున్నారు.

## దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

(మొదటి తరువాయి)

**దడదడలాడించింది.** పలుచోట్ల రోడ్లు, ఇళ్లు ఏకమైపోయాయి. మరికొన్ని కోతకు గురయ్యాయి. భారీ నీటి ప్రవాహానికి కార్లు, బైకులు, వస్తువులు కొట్టుకుపోయాయి. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ పరిస్థితులు చక్కబడలేదు. ఓ వైపు అధికారులు.. సహాయ బృందాలు పని చేస్తున్నా.. వర్షపు నీరు ఇంకా రోడ్లు, ఇళ్ల మధ్య నిలిచిపోయి ఉన్నాయి. దీంతో ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితులు లేవంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా వీడియోలు పెడుతున్నారు. అంటే వర్షం ఎంతగా కురిసిందో దీని బట్టి చెప్పొచ్చు.ఏప్రిల్ 15 సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. మొదట చినుకులతో నెమ్మదిగా ప్రారంభమై.. అనంతరం ఒక్కసారిగా తీవ్ర ప్రభావం చూపించింది. విపరీతంగా వర్షం కురిసింది. 1949 తర్వాత అంతటి వర్షం కురవడం మళ్లీ ఇదే కావడం విశేషం. ఇక వర్షపునీరు అపార్ట్‌మెంట్ల కింద నిలిచిపోవడంతో కార్లు వెళ్లే పరిస్థితులు లేవు. దీంతో ఉద్యోగులంతా ఇళ్లకే పరిమితమైపోయారు. మరోవైపు వర్షపునీరు బయటకు పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పలు కార్యాలయాలు, స్కూళ్లకు సెలవులు ప్రకటించాయి.ఇక భారీ వర్షానికి దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం వర్షపునీటితో నిండిపోయింది. దీంతో ఆయా దేశాలకు చెందిన విమాన సర్వీస్‌లన్నీ నిలిచిపోయాయి. మరోవైపు అధికారులు వేగంగా పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడలేదు. దీంతో చీకట్లోనే ప్రజలు మగ్గుతున్నారు. విద్యుత్ అధికారులు కూడా విద్యుత్ లైన్లను సరి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది సహజంగానే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కృత్రిమ వర్షాలతో పని ఉండదని సాధారణంగా వర్షాలు పడొచ్చని సూచించింది. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

## సిఎం రేవంత్ గ్యారెంటీలకే గ్యారెంటీ

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...ఈ ఎన్నికలు రెండు సిద్దాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు. గాడ్సే–గాంధీ సిద్దాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నేటి గాంధీ రాహుల్ గాంధీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేవుడికి భక్తుడికి అనుసంధానంగా ఉండే అగర్ బత్తిపైనా మోదీ పన్నులు వేశారని మండిపడ్డారు.గాంధీ కుటుంబానికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.బలరాంనాయక్ గెలిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు. 100 రోజుల్లోనే తెలంగాణ పాలనను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పదవి కోసం బీఆర్ఎస్, బీజేపీ గోతికాడ నక్కలా కాచుకొని ఉన్నాయని.. ఆ గోతిలో వారే పడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. వరంగల్ మిరపకాయ అంటే ఎంటో రేవంత్ రెడ్డికి తెలుసునని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సమయం వచ్చినప్పుడు అది ఎక్కడ పెట్టాలో రేవంత్ రెడ్డికి తెలుసునని కేసీఆర్‌ని హెచ్చరించారు. కేసీఆర్ జాగ్రత్తా... రేవంత్‌ను లిల్లిపుట్‌తో పోలుస్తావా అని వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు దమ్ముంటే గతంలో మీరు గెలిచిన నాలుగు సీట్లు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు

## రేవూరి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



తరంగాలు /పరకాల:
రేవూరి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మార్గం మహేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం హనుమకొండలోని భవానీ నగర్ లో మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రేవూరి యువసేన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైనా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి...




తరంగాలు



ప్రతినిధి/రాయపర్తిట
రాయపర్తి మండలం గన్నారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ యూత్ నాయకులు రసాల రత్నాకర్ సుస్మితల కుమార్తె స్కందనిషి జన్మదిన వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం దేవురుప్పల మండల కేంద్రంలో తిరుమల గార్డెన్లో పెద్దవంగర మండల యూత్ అధ్యక్షులు హరీష్ గౌడ్ కోడలు వివహమహోత్సవానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు , పాల్గొన్నారు.

## ఎవడు ఎదురొచ్చినా ఆపేదేలే



తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం
ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామచంద్రాపురంలో గ్రావెల్ దండ యదేచ్ఛగా కొనసాగుతుంది,ఇసుక ర్యాంపు నిర్మాణానికి ఆదివాసిలను అనుసంధానం చేసుకొని, కొంతమంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు డబ్బును సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో జరిగిన ఇసుక " దొంగ" విషయం అందరికీ తెలిసిందే, ములుగు జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యే పి.ఏ పై అనేక ఆరోపణలు ఉన్నాయి ఆ పి.ఏ నే ఈ దందాపై ప్రత్యేక ముగ్గు చూపుతున్న విషయంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఇందులో ములుగు జిల్లాకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు, ఒక బడిపంతులు అండదండలు ఉన్నాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంపై అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం, కొంతమంది సీతక్క పేరుతో చలామణి అవుతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి, ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి తగిన చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు..

# బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం..

-మలిదశ ఉద్యమంలోనే తెలంగాణ సత్తా చాటిన జిల్లా ఉమ్మడి వరంగల్
-మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.
-చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

తరంగాలు /పరకాల:
వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డా.మారపెల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ. నాయకులు పార్టీ మారిన క్యాడర్ మారలేదు. మలిదశ ఉద్యమంలోనే తెలంగాణ సత్తా చాటిన జిల్లా ఉమ్మడి వరంగల్ ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేలు పార్టీ మారిన కానీ మలి ఎన్నికల్లో సత్తా చాటుకుంటూ వచ్చిన జిల్లా వరంగల్ ఉద్యమాలకు ఊపిరి తెలంగాణ సాధనకు నాంది పలికిన వరంగల్ లో నాయకులు మారినంతమాత్రాన కార్యకర్తలు ఆధైర్యపడకండి మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చాటాలి పదేండ్లు అధికారం పదవులను అనుభవించి ఇప్పుడు పార్టీ మారి ఓట్లడగటానికి మీ ముందుకు వస్తున్నవార్కి వరంగల్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి దళితబిడ్డ ఉద్యమ కారుడైన డా.మారేపల్లి సుధీర్ కుమార్ ని దీవించి పార్లమెంట్ కు పంపుదాం తెలంగాణ హక్కులకై పార్లమెంట్ లో సుధీర్ కుమార్ గళమెత్తుతారు బీజేపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు ఎందుకు వేయాలి. బీఆర్ఎస్ నుండి చేర్చుకుని ఎంపీ అభ్యర్థులుగా బరిలో దిగుతున్నందుకు ఓట్లు వేయాల్నా. ఆరుగ్యారంటీలతో ప్రజలను మోసం చేసినందుకు ఓట్లు వేయాల్నా డిసెంబర్ తొమ్మిది తారీఖున రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు కాంగ్రెస్ కు ఓటేయాల్నా రైతుబంధు డబ్బులను వేయకుండా రైతన్నలను గోస పెడుతున్నందుకు ఓట్లు వేయాల్నా ఆడబిడ్డలకు నెలకు రూ.2500లు ఇస్తామని గత నాలుగు నెలలుగా కోటిన్నరకు మందికి పైగా ఒక్కొక్కర్కి పదివేలు ఎగ్గొట్టినందుకు ఓట్లేయాల్నా పదో తరగతి చదివే ఆడబిడ్డకు స్కూటి ఇస్తామని మాట తప్పినందుకు ఓట్లేయాల్నా నెలకు నాలుగు వేల ఫించన్ ఇస్తామని వచ్చే రెండు వేల రూపాయలకు ఎగనామం పెట్టినందుకు ఓట్లేయాల్నా అని ప్రజల్లో చర్చ పెట్టాలి. వరంగల్ పార్లమెంట్ లో గులాబీ జెండా మరోకసారి ఎగురవేయడానికి ప్రతోక్క కార్యకర్త సైనికుడు లెక్క పని చేయాలి. ఈ సమావేశంలో ఎంపి అభ్యర్థి డా.మరేపల్లి సుధీర్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, తాటికొండ రాజయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపిలోకి చేరికలు.





తరంగాలు-వర్ధన్నపేట:
ఐనవోలు మండల కేంద్రంలో నర్సింహుల గూడెం, పెరుమాండ్ల గుడెం, తాజా మాజీ సర్పంచులు కట్కూరి సునీత-కుమార్, పిడుగు రజిత , నందనం, ఒంటిమామిడి పల్లి,ఐనవోలు, కక్కిరాల పల్లి గ్రామాల నుండి సుమారు 400 మంది బిఆర్ఎస్ పార్టీ విడి బిజెపి లో చేరారు. వీరికి బిజెపి కండువాలు కప్పి వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ, రూరల్ నాయి బ్రహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీనివాస్ లు, మున్నూరు కాపు సంఘం నాయకులు బొజ్జ జనార్ధన్ లతో కలిసి ఆయా సంఘాల నాయకులకు అరూరి రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ మోదీ పాలనలో పదేళ్లుగా దేశంలో మత కలహాలు లేవని,బాంబ్ పేలుళ్లు, కర్ఫ్యూలు లేనే లేవని అన్నారు..అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతొందని అన్నారు.100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం దేశం కోసం,మన పార్లమెంట్ అభివృద్ధి కోసం అందరూ బీజేపీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్,వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావు,జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి,జిల్లా కార్యదర్శి గాడిపల్లి రాజేశ్వర రావు,పాక్స్ చైర్మన్ వనం రెడ్డి,ఐనవోలు టెంపుల్ మాజీ చైర్మన్ జైపాల్ యాదవ్, ఐనవోలు మరియు వర్ధన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కుమారస్వామి,,మార్కెట్ డైరెక్టర్ సుభాష్,జిల్లా కోశాదికారి మహేష్,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అబ్జర్వేషన్ హెూం కు 15 మంది మైనర్ డ్రైవర్లు...

-తల్లిదండ్రులు మైనర్ బాలబాలికలకు వాహనాలు ఇవ్వొద్దు...
-మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులు సైతం శిక్షార్హులే...
-ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ...



తరంగాలు ప్రతినిధి/వరంగల్
ఎలాంటి లైసెన్స్ లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 15మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు అబ్జర్వేషన్ హెూమ్ కి తరలించాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఎలాంటి లైసెన్సు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 38 మైనర్ డ్రైవర్లు గుర్తించి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా 15 మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు అబ్జర్వేషన్ హెూం కు తరలించాల్సిందిగా న్యాయమూర్తి తీర్పును వెల్లడించగా, మరికొద్ది మందికి జరిమానాలు విధించడం జరిగింది. అలాగే గత సంవత్సర కాలంగా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఇప్పటి వరకు 113మంది మైనర్ డ్రైవర్ల ను అబ్జర్వేషన్ హెూమ్ కి తరలించడం జరిగిందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలియజేశారు .మైనర్లు వాహనాలను నడుపుతూ పట్టుబడితే ఆ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వాహనం యజమానికి, తల్లిదండ్రులకు జరిమానా విధించి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా వాహనదారులు తమ పిల్లల యోగక్షేమాలతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వాహనాలు అందజేయవద్దని... ఇలాంటి చర్యలకు మైనర్ డ్రైవర్లతో పాటు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

# హస్తం వైపు అందరి చూపు

**-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి..**



.తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి

కొడకండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బారి సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారికి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసే దిశగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. నాడు విమర్శించినవారే నేడు ఝాన్సమ్మ బాటలో నడుస్తాం అంటూ మంతనాలు జరుపుతున్నారు. కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామల బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, సుమారు 300 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని,బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అనే మాట నియోజకవర్గంలో కనపడకూడదు వినపడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయక్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ వేంకటేశ్వర్ రెడ్డి, రాజేష్ నాయక్, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ నామినేషన్ దాఖలు



తరంగాలు /మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తో పాటు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,వెన్నం శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్చరల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ల కు షాక్

**- అరుణ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ ముఖ్యనేతలు**

**- కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరుణ**



తరంగాలు-జడ్చర్ల

పార్లమెంట్ ఎన్నికల వేళ జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ లు ఖాళీ అవుతున్నాయి. తాజాగా బాలానగర్ పరిధిలోని పెద్దరేవల్లికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతోపాటు, మిడ్జిల్ మండలం వేముల గ్రామానికిచెందిన ఇద్దరు, కేశంపేటకు మండలం వంగలగూడెంకు చెందిన మరికొందరు ముఖ్య నేతలు అరుణమ్మ ఆధ్వర్యలో బీజేపీలో చేరారు. వీరందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరుణమ్మ.. ఈ ఎన్నికల్లో బీజేపేఈ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**తాజాగా బీజేపీలో చేరిన వారిలో..**

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే క్రిష్టారెడ్డి కొడుకు, నాగసాల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డితోపాటు, బాలానగర్ సింగిల్ విండో ఛైర్మన్ పెద్యాల అశోక్ రెడ్డి, పెద్ద రేవల్లి గ్రామానికి చెందిన ముకుందరెడ్డి, వాడ్యాల శంకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సీపీ రాంరెడ్డి రెడ్డితోపాటు మిడ్జిల్ మండలం వేముల గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, కేశంపేట మండలం మంగపల్లి కి చెందిన కొట్టం సుధాకర్ రెడ్డి ఉన్నారు

## నిస్వార్థ నాయకులను ఎన్నుకోండి!

**-ఓటుహక్కును డా బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించారు.**

**-సక్షేమానికి పాటుపడే తత్వం కలిగిన వారిని గుర్తించి ఓటువేయలన్నారు.**

**-మన ఓటుహక్కు వేయికో 2 వేయిలకో ఆశపడి అనుకోవద్దు.**

**-మడికొండ రఘుపతి ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు**




తరంగాలు /పరకాల:

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుకొని నీతి నిజాయితీ నిబద్ధ గల నాయకులను నిస్వార్ధ పరులను ఎన్నుకోవాలి అని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి అన్నారు. శుక్రవారం వరంగల్ లో ఓటుహక్కు పై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రఘుపతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పేదల పక్షాన నిలిచే నాయకులను సమాజ అభ్యున్నతి కి ప్రజా సక్షేమానికి పాటుపడే తత్వం కలిగిన వారిని గుర్తించి ఓటువేయలన్నారు. ఓటుహక్కును డా బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించారని గుర్తు చేశారు. ఒక్క రోజు మనం వేసే ఓటు అయిదు సంవత్సరాలు సమాజ అభ్యున్నతి ఉపయోగపడాలని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనైనా మన ఓటుహక్కు వేయికో 2 వేయిలకో ఆశపడి అమ్ముకోవద్దని విజ్ఞప్తి ప్రజా స్వామ్యం లో ఎంతో ప్రాముఖ్యమైనది ప్రతి ఒక్కరి ఓటు అన్నారు. ప్రజలంతా సంక్షేమం గా ఉండే సమాజం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు సమ్మయ్య, శనిగరపు శ్రీనివాస్, కె కిరణ్ కుమార్, జన్ను జయ, శ్రీలత మరియు ప్రజలు పాల్గొన్నారు

## ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**-డాక్టర్ అనితా రెడ్డి**




తరంగాలు ప్రతినిధి/హన్మకొండ

ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. శుక్రవారం అనురాగ్ హెల్పింగ్ సొసైటీ,ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ లోని బి సి బాలికల వసతిగృహం తో పాటు ఆనంద నిలయం ఆశ్రమంలోని పిల్లలకు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో వైద్య పరీక్షలు చేయించి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పేద పిల్లలకు, అనాథలకు, దివ్యాంగులకు, వృద్ధులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆరోగ్యం గా ఉంటేనే ఏదైనా సాదించగలమని అన్నారు.వైద్యం చాలా కర్చుతో కూడుకున్నదని కొందరు డాక్టర్ ఫీజు సైతం కట్టుకోలేని పేదరికంతో ఉన్నారని వారి కోసమే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నమని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వేసవిలో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి నీళ్లను ఎక్కువ తాగాలని, ఎండలో ఎక్కువ తిరగవద్దని వడదెబ్బ తగులుతుందని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను సంప్రదించాలని స్వంత వైద్యం చేసుకుని ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని తెలిపారు.శరీరక, పరిసరాల పరిశుభ్రత ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ లక్ష్మీనారాయణ, హాస్టల్ వార్డెన్ రజిత, రవి, సుజాత పిల్లలు పాల్గొన్నారు.

## భద్రాచలం లో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు

**- (స్టాటిక్ సర్వలెన్స్ టీం) పనితీరును పరిశీలించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్**



తరంగాలు /భద్రాద్రి /

రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న ప్రాంతాల్లో చెక్పోస్టులను మరియు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా నిన్న భద్రాచలం,కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన %బూబు% బృందం పనితీరును భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఏఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.అక్రమంగా డబ్బు,మద్యం రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్రమ మద్యం,నగదు రవాణా గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

## ఎంపీగా కడియం కావ్య కు భారీ మెజార్టీ ఖాయం..

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**



తరంగాలు /నడికూడ:

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా కడియం కావ్య గెలవడం ఖాయమని వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రం తో పాటు గొల్లపల్లెకు చెందిన బిఆర్ఎస్, బిజెపి 30 మంది నాయకులు నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఎప్పుడో ఖాయం అయిందని, భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు నడికూడ మండల ముదిరాజ్ సొసైటీ చైర్మన్ తాళ్ల శ్యామ్ రాజ్ ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్. గుడ్ల. మలహల్రావు, నడికూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, నడికుడ మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, మండల యూత్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్ల చిన్ని, నడికూడ మండల్ . ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, ఓ బి సి జిల్లా హనుమకొండ కన్వీనర్ బొమ్మ చంద్రమౌళి, నడికూడ మండల సీనియర్ నాయకులు నారగాని కుమారస్వామి, వాక్య రాయన్న, యువ నాయకుడు రావుల సురేష్,

నడికూడ గ్రామ సమన్వయ కమిటీ సభ్యురాలు . నీరటి రజిత, నడికుడ గ్రామ ప్రధాన కార్యదర్శి . జీల శ్రీనివాస్, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దవైన రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమాతను రక్షించుకుందాం

**- వేడెక్కుతున్న భూగోళం కరుగుతున్న మంచు ఖండాలు**
**-ముంచుకొస్తున్న ప్రమాదం**
**-డోర్నకల్ మహబూబాబాద్ ఎమ్మెల్యేలు పిలుపు**




**తరంగాలు/మహబూబాబాద్**

సమస్త జీవరాశికి అంతటికి ప్రాణ భిక్ష, మనకు నిలువ నీడనిచ్చే ప్రకృతి మాతను రక్షించు కోవాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాలుష్యాలను ఇలాగే సృష్టిస్తూ పోతే భూమి ఒక మండే కుంపటి అవుతుందని,అదే జరిగితే మనమందరం మాడిపోతామని డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ రామచంద్రనాయక్ మరియు డాక్టర్ మురళి నాయక్ హెచ్చరించారు. ఏప్రిల్ 22వ తారీకు ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్లోబల్ వార్మింగ్ పై చేపట్టనున్న కార్యక్రమాల సంబంధిత పోస్టర్లు,కరపత్రాలను జిల్లా కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. 5వేల సంవత్సరాల కిందట సహారా ఎడారిలోని గుహాలి అనే ప్రాంతం లోని పెయింటింగ్స్ లో లభ్యమైన సమాచారం మేరకు, అప్పట్లో సహారా ఎడారిలో పశుపోషణ జరిగేదని, జిరాఫీ లాంటి జంతువులు సంచరించేవని ఆధారాలు తెలుపుతున్నాయనీ, ఇప్పుడు అదే సహారా ఎడారి ప్రపంచంలోని అతిపెద్ద,అతి ఉష్ణ, అతి శుష్క ఎడారిగా మారింధని,రాను రాను ఈ భూగోళం అంతా ఎలాంటి ఎడారిగా మారబోతుందో అని తలచుకుంటేనే శరీరంలో నుంచి వణుకు పుడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సామాజిక పర్యావరణవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న గ్లోబల్ వార్మింగ్ సమస్య పైకి అందరి దృష్టిని సారించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీ ని ధరిత్రీ దినోత్సవం.గా జరుపుతారని,ఈ సంవత్సరం ఇచ్చిన పిలుపు ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్స్ తీమ్ గా తీసుకున్నారని, ప్రపంచవ్యాప్తంగా పెట్రేగిపోతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందని లేనిచో మనం కూర్చున్న చెట్టు కొమ్మను మనమే తెగ నరుక్కున్న చందంగా మన పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ వార్మింగ్ పై ముద్రించిన కరపత్రాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ బానోత్ నెహ్రూ నాయక్, కురవి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడ కు చెందిన నాయకులు వరుసగా అంబటి వీరభద్రం, గునీగంటి కమలాకర్, పెదగాని సోమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**-విద్యార్థులకు సదుపాయాలు కల్పించలేని ప్రధానోపాధ్యాయుల పై మండిపడ్డారు**



**తరంగాలు/ కామారెడ్డి** :

ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు ప్రభుత్వ పాఠశాలలో తనిఖీలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామారెడ్డి మండల కేంద్రంతో పాటు పోసంపేట గ్రామంలో పాఠశాలల ను సందర్శించడం జరిగిందన్నారు. ఎవరి పాఠశాలలో వాళ్ళు ప్రధానోపాధ్యాయులు టాయిలెట్లు ఏ విధంగా ఉన్నాయి గదులు ఏ విధంగా ఉన్నాయి అంచనా వేసి చెప్పలేని ప్రధానోపాధ్యాయులపై మండిపడ్డారు ప్రధాన ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ఒకరు పడుకుంటారు కొందరు సెల్ఫోన్లో నిమగ్నం అవుతారు. తమ తమ పనులు చేసుకుంటారు. ప్రధానోపాధ్యాయులు తమ ఉద్యోగంపై దృష్టి సారించలేకపోతున్నారని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఏ విధమైన విద్యను అందిస్తారని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కేవలం తన అనుభవంతో కొలతలు ఇష్ట్ మేషన్ మాత్రమే ప్రభుత్వానికి నివేదిక అందిస్తారని అన్నారు నైతికంగా ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో వసతులను చూసుకోవాల్సిన బాధ్యత వారిదేన న్నారు. తమ పాఠశాలలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు , కిచెన్ షెడ్లు కొత్తగా నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి తరగతి గదిలో నాలుగు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అమర్చడానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పాఠశాలలో తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ యోసెఫ్, ఇరిగేషన్ డిఈ శాలిని, ఏఈ సంతోష్ , కాంప్లెక్స్ హెచ్ఎం, ఆనంద్. హెచ్ ఎం లు మురళీ, బ్రహ్మ ప్రవళిక, దేవ్లా, లు సిఆర్పి మహమూద్ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నారాయణగిరి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు వేలేరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు వివరాలను అధికారులను,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రోజు ఎంతెంత ధాన్యం వస్తుందనే వివరాలతో పాటు తేమ శాతం,గన్నీ సంచులు,తూకాలు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల నమోదు,ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ అధికారులను,నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, డిఆర్డిఓ నాగ పద్మజ, డీఎస్ఓ వసంత లక్ష్మి,ఇతర అధికారులు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మహబూబ్ బాద్ జన జాతర సభను విజయవంతం

**-ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**

**తరంగాలు /ములుగు ప్రతినిది**



శుక్రవారం మహబూబ్ బాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ యందు జరిగిన జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్,సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లాలోని అన్ని మండలాల నాయకులు జన జాతర సభకు హాజరయి విజయవంతం చేశారని, సభ విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన ములుగు జిల్లా,మండల, గ్రామ నాయకులకు,మహిళా సోదరీమణులకు,యూత్ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వారు తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకోవాలని కోరారు.

## ఇసుక లారీ పట్టివేత... కేసు నమోదు



ఉండవల్లి, జోగులాంబ గద్వాల జిల్లా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని వుల్లూరు చెక్ పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ నరసింహ కర్నూలు నుంచి హైదరాబాద్ కు లారీ నడుపుకుంటూ జాతీయ రహదారి గుండా వెళ్తున్నాడు. వుల్లూరు చెక్ పోస్టు దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇసుక లారీని ఉండవల్లి ఠాణాకు తరలించి శుక్రవారం డ్రైవర్ నరసింహపై కేసు నమోదు చేశారు.

## కిషన్ రెడ్డికి మనుషులు మాత్రమే తెలుసు

**-మతం, కులం రంగు లేదు: ఈటల**



**తరంగాలు-హైదరాబాద్,**

కిషన్ రెడ్డికి మతం, కులం, రంగు లేదు.. ఆయనకు మనుషులు మాత్రమే తెలుసని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా సభలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఎంపీ లక్ష్మణ్, ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కిషన్ రెడ్డికి మనుషులు మాత్రమే తెలుసు.. మతం, కులం రంగు లేదని అన్నారు. 2004 నుంచి 2014 వరకు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోకుండా నేను కిషన్ రెడ్డి ఇద్దరం గెలిచామన్నారు. 2019లో ఆయన తప్పిపోయాడు.. నేను మొన్న తప్పిపోయా అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయలను భుజం మీద పెట్టుకుని నడిపిస్తున్నాడు కిషన్ రెడ్డి అని తెలిపారు.కిషన్ రెడ్డికి మతం కులం రంగు లేదు.. ఆయనకు మనుషులు మాత్రమే తెలుసన్నారు. ప్రజల కోసం ఆయన నిరంతరం కష్టపడుతాడని తెలిపారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు నాకు ప్రజా సమస్యల మీద లెటర్స్ ఇచ్చే వాడని తెలిపారు. కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్నానని ఈటల పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో 11వ స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి రావడం నరేంద్ర మోడీ కృషికి నిదర్శనమని అన్నారు. ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తే ప్రపంచంలోనే మూడో స్థానానికి వస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారతదేశాన్ని పట్టించుకునే వారు లేరు. కానీ నేడు ప్రపంచం మొత్తం మోడీ వైపు చూస్తోందని, దేశాల మధ్య యుద్ధాల నివారణకు కూడా మన మోడీని ఆశ్రయించడం మన భారతీయులందరికీ గర్వకారణమని తెలిపారు.

## వరంగల్ పార్లమెంట్ స్థానానికి రెండవ రోజు మూడు నామినేషన్లు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియయలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ముగ్గురు అభ్యర్థుల (4) నామినేషన్లు దాఖలయ్యాయని 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏ ఆర్ నేనా ప్రేమ్ రెడ్డి రిపిక మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ అభ్యర్థి గా (1) సెట్, స్వతంత్ర అభ్యర్థిగా (1) సెట్ మొత్తం 2 సెట్ల నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పేరంబుదూరి కృష్ణసాగర్ (1) సెట్ నామినేషన్ వేశారు. బి ఎస్ పి పార్టీ అభ్యర్థిగా పంజా కల్పన (1) సెట్ నామినేషన్ వేశారు. కాగా ఇప్పటివరకు మొత్తం ఆరుగురు అభ్యర్థులు 7 నామినేషన్ లు వేశారు.

## అప్రూవర్‌గా మారిన శరత్ చంద్ర రెడ్డి

**తరంగాల-న్యూఢిల్లీ,**




ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ నమోదు చేసిన కేసులో శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మారారు. ఈ కేసులో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారినట్లు సీబీఐ వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఆ మేరకు ఈ రోజు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు 164 సెక్షన్ కింద శరత్ చంద్రారెడ్డి వాంగ్మూలం నమోదు చేసినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో గతంలో ఈడీ కేసులోనూ శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మారి పలు కీలక విషయాలను వెల్లడించారు. ఇప్పుడు సీబీఐ కేసులోనూ శరత్ చంద్రారెడ్డి అప్రూవల్ గా మారడం కీలకంగా మారింది. ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ నమోదు చేసిన కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ, దినేష్ అరోరాలు అప్రూవర్లుగా మారారు. తెలంగాణలో భూముల కొనుగోలు లావాదేవీల వ్యవహారాల్లో శరత్ చంద్రారెడ్డిని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెదిరించారని ఇప్పటికే సీబీఐ ఆమెపై అభియోగాలు మోపింది. దీంతో ఈ కేసులో శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారడంతో కవితకు సంబంధించిన పలు విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది

# సీఎం రేవంత్‌తో ప్రకాశ్ గౌడ్ భేటీ

## -నేడు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం



**తరంగాలు-హైదరాబాద్,**
లోక్ సభ ఎన్నికల ముందు గ్రేటర్‌లో బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. తాజాగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం రేవంత్ సమక్షంలో ప్రకాశ్ గౌడ్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. జనవరి 28న ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ ను కలిశారు. అప్పటి నుంచి ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీ మారడం లేదని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తాజాగా మరోసారి సీఎం రేవంత్ ను కలవడంతో ప్రకాశ్ గౌడ్ చేరిక ఖాయమైనట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటి వరకు ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ప్రకాశ్ గౌడ్ కూడా పార్టీ మారితే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరుతుంది.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం... ప్రమాదంలో వ్యక్తి మృతి



**తరంగాలు-గద్వాల్**
రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన గద్వాల మండలం లో శుక్రవారం చోటు చేసుకుంది. అయిజ మండలం ఎక్లాస్ పురం గ్రామానికి చెందిన ఇబ్రాయిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి పని నిమిత్తం ఎర్రవల్లి చౌరస్తాకు బైక్ పై వెళ్తుండగా, గద్వాల మండలం అనంతపురం స్టేజ్ సమీపంలో గద్వాల్- కర్నూల్ జాతీయ రహదారి పై పాల వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇబ్రాయిల్(45) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో పద్మమ్మతో పాటు కూతురికి గాయాలు కాగ చికిత్స కోసం గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు..

# సెర్ఫ్ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

## -అందిరినీ విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆదేశం



**తరంగాలు-హైదరాబాద్,**
ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే అభియోగాలతో సిద్దిపేటకు చెందిన 106 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురి కాగా వారికి తెలంగాణ హైకోర్టులో వారికి ఊరట లభించింది. ఈసీ విధించిన సస్పెన్షన్ ను ఉద్యోగులు హైకోర్టులో సవాల్ చేయగా.. అందరినీ తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశంలో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారనే అభియోగాలతో ఈసీ ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ ఒకే రోజు 106 మందిపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై స్టే విధించిన హైకోర్టు.. తదుపరి విచారణను జూన్ 18కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 7న సిద్దిపేటలోని రెడ్డి సంక్షేమ భవన్ లో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులతో మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మరికొందరు నాయకులు సమావేశం నిర్వహించారు. ఇది బహిర్గతం కావడంతో వెంకట్రామిరెడ్డి, రవీందర్ రెడ్డిపై కేసు నమోదైంది. అయితే, ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో.. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సభల్లో పాల్గొనడంపై ఎన్నికల కమిషన్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈసీ ఆదేశాలతో కలెక్టర్ మను చౌదరి ఆ ఉద్యోగులపై శాఖా పరమైన చర్యలు చేపట్టారు. సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులను సీసీ టీవీ ఆధారంగా గుర్తించారు

# దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-కడియం కావ్యకే మాదిగ హక్కుల దండోరా మద్దతు...**
**- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే పద్మయ్య..**
**-పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యని గెలిపించాలని పిలుపు...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
తెలంగాణ రాష్ట్రంలో దళితులకు న్యాయం చేయగల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ సామాజిక వర్గం అంతా కాంగ్రెస్ పార్టీకే మద్దతు పలుకుతుంది అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే పద్మయ్య తెలిపారు. శుక్రవారం ఐనవోలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇందిరాగాంధీ హయాం నుంచి మాదిగ జాతిని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అని, పేదలకు ఇళ్లు నిర్మించి దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన చేసి మాదిగ జాతికి ఔన్నత్యాన్ని కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఆరు సూత్రాల మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకం ప్రజల మన్ననలు పొందుతుందని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని కొట్టే పద్మయ్య కోరారు. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ మాదిగ జాతి గురించి మాట్లాడని ఆరూరి రమేష్ ఇప్పుడు కుల రాజకీయాలు చేస్తూ దళిత బహుజనుల మాన ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఉన్న మత తత్వ పార్టీ ఐన బీజేపీ తీర్థం పుచ్చుకున్న దళిత ద్రోహి ఆరూరి అని విమర్శించారు. మరి అలాంటి ఆరూరి కి ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఆయన తెలిపారు. కుటుంబ పాలనతో 10 ఏళ్ళు రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన భారాసను గత ఎన్నికల్లో ప్రజలు చీకొట్టారని ఈ ఎన్నికల్లో అదే పునరావృతం అవుతుందని ఆయన తెలిపారు. అందుకే స్వతహాగా డాక్టర్ అయ్యి ఎంతో మంది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి తనలోని సేవాభావాన్ని నిరూపించుకున్న కడియం కావ్య అభ్యర్థిత్వాన్నీ, పేదల పక్షపాతి ఐన రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇల్లందుల సమ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి దుపాకి నరేందర్, కాయిత ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, ప్రధాన కార్యదర్శి బొమ్మెర నరేందర్, ఐనవోలు మండల అధ్యక్షుడు గద్దల బాబు, మండల నాయకులు సందీప్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాకు ఎన్నికల కోడ్ చెల్లదు

**-సిండికేట్ ని ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు...**
**-ప్రతి క్వార్టర్ సీసపై 20 నుండి 30 రూపాయలు అదనంగా వసూల్..**
**-యదేచ్చంగా వైన్ షాప్ పక్కకే రూమ్ లోనే సిండికేట్ కౌంటర్ ఏర్పాటు...**
**-ఇదేమిటని అడిగితే సిండికేట్ ప్రైవేట్ సైన్యం బెదిరింపులు దౌర్జన్యాలు దాడులు. ..**
**-అధికారుల ప్రోత్సాహంతోనే సిండికేట్ నడుపుతున్నాం.**
**-నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్**









**తరంగాలు /నడికూడ:**
ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి నడికుడ మండల కేంద్రంలో మద్యం షాప్ యజమానియులు యదేచ్చగా సిండికేట్ దందా నిర్వహిస్తున్నారని నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం రోజున దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి క్వార్టర్ సీసా పై 20 నుండి 30 అదనంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. వైన్ షాప్ పక్కకి సిండికేట్ కౌంటర్ ఏర్పాటు చేశారని ఇదేంటిది అని అడిగితే మద్యం షాప్ కి సంబంధించిన ప్రైవేటు మనుషులతో బెదిరింపులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. అధికారుల ప్రోత్సాహంతోనే మేము సిండికేట్ నడుపుతున్నాం మా ఇష్టం ఏం చేసుకుంటారో చేసుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. మాకు ఎన్నికల కోడ్ చెల్లదు ఎవరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని హెచ్చరించారు. వీరికి ఎక్సైజ్ అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు.

# మోదీ, ఫాంహౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారు

**-మానుకోట కాంగ్రెస్ కు కంచుకోట**
**-బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం**
**-జన జాతర సభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి**



**తరంగాలు /మహబూబాబాద్**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫామ్ హౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. మానుకోట కాంగ్రెస్ కంచుకోట అన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెచ్చిన చట్టాలకు కేసీఆర్ మద్దతు తెలిపారని అన్నారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని మోదీ ప్రభుత్వం పక్కకు పెట్టిందని మండిపడ్డారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సోనియా గాంధీ మంజూరు చేస్తే... మోదీ లాథూర్‌కు తరలించుకుపోయారని విరుచుకుపడ్డారు. ములుగు గిరిజన యూనివర్సిటీని సోనియా గాంధీనే మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. ఉత్తర భారతదేశంలోని కుంభమేళాకు మోదీ వేల కోట్లు ఖర్చు చేశారని.. మేడారం జాతరకు కేవలం రూ.3 కోట్లు ఇచ్చారని దుయ్యబట్టారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బిడ్డ కవిత బెయిల్ కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ మోదీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేంద్ర మంత్రి పథవుల్లోనూ తెలంగాణకు అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు. ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు..

# భారత నౌకాదళ చీఫ్‌గా దినేష్ కుమార్ త్రిపాఠి



**తరంగాలు-న్యూఢిల్లీ**
భారత నౌకాదళానికి కొత్త చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30న దినేష్ త్రిపాఠి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. అదే రోజు ప్రస్తుత నేవీ చీఫ్ ఆర్ హరి కుమార్ పదవీ విరమణ చేయనున్నారు. వైస్ అడ్మిరల్ త్రిపాఠి ప్రస్తుతం నావికాదళానికి డిప్యూటీ చీఫ్‌గా ఉన్నారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో, త్రిపాఠి చాలా ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు. దినేష్ త్రిపాఠి ప్రస్తుతం భారత నావికాదళానికి డిప్యూటీ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్‌గా పనిచేస్తున్నారు. 1964 మే 15న జన్మించి 1985 జూలై 1న నౌకాదళంలో చేరారు. అతను ఖడగ్వాస్లాలోని రేవా సైనిక్ స్కూల్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. దినేష్ త్రిపాఠి కమ్యూనికేషన్స్ ,ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నిపుణుడు. అధునాతన నావికా నౌకల్లో సిగ్నల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఢిల్లీలో ఆపరేషన్స్ ఆఫీసర్, వెస్ట్రన్ ఫ్లీట్, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నెట్‌వర్క్ సెంట్రిక్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ప్రాజెక్ట్స్. అతను ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్‌గా ఇండియన్ నేవల్ అకాడమీకి కమాండెంట్‌గా పనిచేశాడు. భారతదేశ సముద్ర రంగంలో పైరసీ పెనుముప్పుగా ఉన్న సమయంలో, చైనా కూడా తన కార్యకలాపాలను పెంచుకుంటున్న తరుణంలో దినేష్ త్రిపాఠి ఈ కొత్త బాధ్యతను స్వీకరించారు.

# ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోడీ ని ఓడించాలి

**-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కేంద్ర కమిటీ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వర రావు.**



**తరంగాలు హన్మకొండ/ మహబూబాబాద్ ప్రతినిధి**
ఎన్నో పోరాటాల ఫలితంగా, మరెందరో త్యాగాల స్ఫూర్తితో నేడు కొనసాగుతున్న ప్రజాస్వామ్య ప్రక్రియను ధ్వంసం చేస్తున్న మోడీ సర్కార్ ను ఓడించాలని సిపిఐ( ఎం.ఎల్) మాస్ లైన్( ప్రజా పంథా) కేంద్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఐ( ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం మహబూబాబాద్ లో జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, చిర్ర సూరి ల అధ్యక్షతన జరిగింది. ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ బాడికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు రద్దు చేయబడతాయని, మధ్యయుగాలనాటి మూఢవిశ్వాసాలను పెంచే మను:ధర్మాన్ని తీసుకురానున్నారని అన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిని చూడ నిరాకరించే అందభక్తులను తయారు చేయడమే మోడీ లక్ష్యమని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థ లను నిర్వీర్యం చేసి హిందూ భక్తులతో నింపి వేశారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలలో ఉన్న నాయకులను బెదిరించడానికి అవినీతి ముద్రలు వేస్తూ, అరెస్టులు చేస్తూ జైలుకు పంపటం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఎంత అవినీతిపరులైన బిజెపిలో చేరితే నీతిమంతులుగా మారుతున్నారని వారిపై విచారణలు కూడా లేవని అన్నారు.రాజకీయ రంగంలో ఓటు ద్వారా బిజెపిని ఓడించగానే సరిపోదని దాని మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అది చెస్తూన్న విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని ప్రజాస్వామ్య లౌకిక భావాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. విప్లవం ద్వారానే ప్రజల సకల సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆయన అన్నారు. సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, గడ్డం సదానందం లు మాట్లాడుతూ దేశ సహజ సంపాదను లూటీ చేసి అంబానీ,ఆదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వనరుల లూటీకి అడ్డుపడుతున్న ఆదివాసీలను ,నక్సలైట్లను బూటకపు ఎన్ కౌంటర్ల పేరా చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యం, బోట్ల రాకేష్,బి నరసింహారావు మైదంపాణి,డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉడుగుల రాములు, అశోక్,పసునూరి రాజు, ఈక బిక్షం,కత్తుల కొమరయ్య,కె భాస్కర్ రెడ్డి, ఆవులకట్టయ్య, సేగ్గం యాకయ్య, జక్కుల యాకయ్య ఇరుగు అనిల్,ఈరెళ్ళి మల్లేష్, అలవాల నరేష్ ఫైండ్ల యాకయ్య తదితరులు ప్రసంగించారు.ప్రారంభంలో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన కెసిఆర్

**-తెలంగాణను గాడిన పెడుతున్న రేవంత్ రెడ్డి**
**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**తరంగాలు-భువనగిరి,**
కసీఆర్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు పదేండ్లు మోసపోయారని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పుల పాలైన తెలంగాణను గాడిన పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కు కరెక్ట్?మొగుడు రేవంత్ రెడ్డేనని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 15 ఎంపీ సీట్లు గెలిచి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ప్రజలు ఉపఎన్నికల్లో కేసీఆర్?ను మూడు నెలలు నిద్రపోనిలేదని, ఇప్పుడు కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ అంటున్నారని, ఆయన బాత్రూంలో పడినంత ఈజీగా కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోదని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు శాతాన్ని పెంచాలి

**-జిల్లా పాలన అధికారి సిక్తా పట్నాయక్**
**-నిజాయితీపరులకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**
**-అదాలత్ జంక్షన్ లో మానవహారం**
**-వినూత్న రీతిలో పెద్ద ఎత్తున అవగాహన**
**-ఆలోచింప చేసిన కళాకారుల పాటలు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు మే 13న జరుగబోయే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాల్లో వివిధ రూపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం రోజున అదాలత్ జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది.మానవహారం ప్రతిజ్ఞ అనంతరం ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వారు కోరుకునే సుస్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్నీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సమర్థత, పారదర్శకత,బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగిన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు,అయితే ఓటరు మాత్రం నాయకులిచ్చే కానుకలు, డబ్బులకు లొంగకుండా తల్లి లాంటి ఓటును అమ్ముకొని మోసపోవద్దని, తాత్కాలిక అవసరాలకు లొంగిపోయి ఓటు వేస్తే ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం సక్రమంగా నడవాలంటే ఓటర్లే కీలకమని ఆలోచించి, ఆత్మశోధన చేసుకొని ఓటు వేయాలని అన్నారు.ఈ ఎన్నికల నేపథ్యంలో శారీరక దివ్యాంగులు, చూపు లేని,బధిరులకు వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు వీల్ చైర్, ర్యాంపు, సంకేత భాష,బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్ లాంటి సౌకర్యాలు,వయో వృద్ధులకు వాలంటీర్ల సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా నోడల్ అధికారి,క్షేత్ర స్థాయి అధికారులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమాచారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన ఓటమ్మ ఓటు ఓటమ్మ ఓటు చందా మామయ్యలో, ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం తదితర పాటలు ఆకట్టుకున్నాయి , ఓటు ఫర్ స్యూర్,నేను తప్పకుండా ఓటు వేస్తాను,లాంటి నినాదాలతో అదాలత్ ప్రాంతం మారుమోగింది, అనంతరం జిల్లా ఉన్నతాధికారులు గాలిలోకి బెలూన్లని వదిలివేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, రాధికా గుప్త,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్డీవో నాగపద్మిని, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామ్ రెడ్డి, పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు భాను ప్రసాద్, ఐఅండ్‌పిఆర్ డిఈ భూపాల్ రెడ్డి, జిల్లా స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ పసునూరి సంపత్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, సెర్ప్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వేసవి కాలం ముగిసే నాటికి వంతెనల నిర్మాణాలు పూర్తవ్వాలి

**-వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**తరంగాలు-వనపర్తి**
వనపర్తి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెనల నిర్మాణాలను వేసవికాలం పూర్తయ్య లోపు పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖిల్లా ఘనపురం మామిడిమాడ-సల్కలాపురం మధ్యలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం రహదారులను అన్నింటినీ బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు, ఖ్యామ వెంకటయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే రాజీనామా చేసి రావాలి

**-కడియంశ్రీహరికి రాజయ్య సవాల్**



**తరంగాలు-వరంగల్**
ఓరుగల్లులో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరోసారి శివమెత్తారు. తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి కడియం శ్రీహరి పై నిప్పులు చెరిగారు. మీసం మెలేసి తొడగొట్టిన రాజయ్య కడియం శ్రీహరిని భూస్థాపితం చేసే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి తనతో పోటీకి దిగాలని సవాల్ విసిరారు.. ఒకవైపు మాటల తూటాలు మరోవైపు తనదైన శైలిలో స్టెప్పులేసి గులాబీ శ్రేణుల్లో జోష్ నింపారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈల కొట్టి స్టెప్పులేసిన రాజయ్య.. కేసీఆర్ పాటకు తనదైన శైలిలో డ్యాన్స్ చేసి, బిఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్ నింపారు. రాజయ్యతో పాటు, అక్కడే ఉన్న నేతలు సైతం స్టెప్పులు వేశారు. బీఆర్ఎస్ పార్టీలోకి రీ-ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఫుల్ జోష్‌లో ఉన్న తాటికొండ రాజయ్య ఇప్పుడు ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో స్టార్ క్యాంపెనర్‌గా మారారు. తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి కడియం శ్రీహరిపై రాజయ్య రంకెలేస్తున్నారు. ఈ మేరకు తొడగొట్టి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే.. నమ్మకద్రోహం చేసిన కడియం అంతుచూస్తా.. నిన్ను భూ స్థాపితం చేయడమే నా లక్ష్యం అని అన్నారు. కడియంకు నిజాయితీ ఉంటే రాజీనామా చేసి రా చూసు కుందాం అని మీసం మెలేసి సవాల్ విసిరారు. తెలుగు రాష్ట్రాల్లో అంతా మన ఇద్దరి కోసమే ఎదురు చూస్తున్నారు. దమ్ముంటే రా అని సవాల్ విసిరారు. నాకు నేనుగా.. రాజకీయ ఆత్మహత్య చేసుకునేలా చేసిన దుర్మార్గుడు కడియం నిన్ను వదిలే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి అభయహస్తం అంటున్నాడు.. కానీ కడియం శ్రీహరి లాంటి భస్మాసురుడు పక్కన చేరాడు జాగ్రత్త. నాకున్న పని కేవలం నున్ని తొక్కుడే. దళిత ద్రోహి.. కల్నాయక్, నమ్మకద్రోహి.. డిక్టేటర్.. గుంటనక్క.. కడియం శ్రీహరి' అంటూ నిప్పులు చెరిగారు. రాజయ్య మాటల తూటాలు పక్క దేశం పాకిస్థాన్ వరకు వెళు తున్నాయి. కడియం శ్రీహరిని ఇక్కడ తొక్కితే పాకిస్తాన్‌లో తేలాలని ధ్వజమెత్తారు. తెలుగు రాష్ట్రాలు మన గురించి చూస్తున్నాయని, ఇద్దరం పోటిచేసి చేసి తేల్చుకుందాం రా అని సవాల్ విసిరారు.

# మంత్రి తుమ్మలపై దాడికి కుట్రను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నేత

**తరంగాలు /ఖమ్మం టౌన్//**
మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర పన్నిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఓ దినపత్రికలో ప్రచురితమైన మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర వార్తను ఆయన ఖండించారు. ప్రజల మధ్యన ఉండే మనిషి, ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి తుమ్మల అని అన్నారు. అలాంటి వ్యక్తిపై కుట్ర పన్నడం అప్రజాస్వామికమని పేర్కోన్నారు. నిందితులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు



MOVIES TIME

శనివారం 20 ఏప్రిల్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# హాట్ బ్యూటీ సన్నీ లియోన్..మందిర

బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్‌కు టాలీవుడ్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పుడు తనదైన ఫోటో షూట్స్‌తోషేక్ చేసే పనిలో ఉంటుంది. అపుడప్పుడు కుర్రాళ్లను షాక్ కు గురి చేసేలా చేస్తోంది. అంతేకాకుండా..సన్నీ లియోన్ హిందీ,తెలుగు,తమిళ,మలయాళ,కన్నడ భాషల్లో మూవీస్, షోస్, ఐటెం సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగ, రాజశేఖర్ గరుడవేగా, మంచు విష్ణు జిన్నా మూవీస్‌లో నటించింది. ఇదిలా ఉంటే..ప్రస్తుతం సన్నీ లియోన్ తెలుగులో ఓ సినిమా చేస్తోంది.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.ఈ మూవీకి 'మందిర'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక పోస్టర్ విషయానికి వస్తే..తలపై కిరీటం ధరించి రాజుల కాలం వస్త్రాధారణలో మహారాణిగా సన్నీలియోన్ లుక్ ఆకట్టుకుంటోంది. అయితే సన్నీ మాత్రం నెగెటివ్ షేడ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్ధమవుతోంది. ఈ సినిమాకు ఆర్ యువన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మందిర సినిమా విషయానికి వస్తే..సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో తమిళంలో 2022లో రిలీజైన ఓ మై ఘోస్ట్‌కు డబ్ వెర్షన్‌గా మందిర తెలుగులో రిలీజ్ కాబోతున్నట్లు సమాచారం. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ ఆడియన్స్ నుంచి డిజాస్టర్ టాక్ మూటగట్టుకున్నది. మొదట పోర్న్‌స్టార్‌గా కెరియర్‌ను స్టార్ట్ చేసిన సన్నీలియోన్..నటిగా బాలీవుడ్‌లో జిస్మ్ 2మూవీతో అడుగుపెట్టి తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకుంది. నటిగా, హాట్ స్టార్ గా ఎంతో మంది ఫ్యాన్స్ ను తన చుట్టూ ముడేసుకున్న సన్నీ లియోన్..ప్రస్తుతం సౌత్ సినిమాల్లో కూడా ఫుల్ బిజీ అయిపోయే రోజులు వస్తున్నాయి.



# శర్వానంద్ మనమే.. మూవీ టీజర్ విడుదల

టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ నటులలో శర్వానంద్ ఒకడు. ఫీల్ గుడ్ జానర్ సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఎక్కువగా ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమాలతో అలరించే శర్వా.. చివరగా 'ఒకే ఒక జీవితం' అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక శర్వా ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో మనమే అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ మూవీలో కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ విడుదల చేసింది. ఈ టీజర్ గమనిస్తే.. లండన్ బ్యాక్ డ్రాప్‌లో రానున్నట్లు తెలుస్తుంది. అనుకోకుండా హీరో, హీరోయిన్ లైఫ్ లోకి ఒక బాబు వస్తే ఏం జరుగుతుంది? ఇంతకీ బాబుకు హీరోకు ఏదైన సంబంధం ఉందా? బాబు ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనే స్టోరీతో ఈ టీజర్ సాగింది. ఇక టీజర్‌ను చూస్తుంటే డిఫెరెంట్ లవ్ స్టోరీ ను శ్రీరామ్ ఆదిత్య చూపించబోతున్నట్లు తెలుస్తోంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే, టీజర్ లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా ఇందులో చూడొచ్చు.క్లీన్ అండ్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ టీజర్ చివరలో హీరోయిన్ కృతి శెట్టి పిల్లాడు ఏడుస్తుండు అంటూ హీరో మీద అరుస్తుంటే..ఇద్దరిలో ఒకరే ఏడవండి అంటూ శర్వా చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటోంది.



# టిల్లు స్క్వేర్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్..

ఇటీవల థియేటర్లలో కడుపుబ్బా నవ్వించిన సినిమా టిల్లు స్క్వేర్. గతంలో సూపర్ హిట్ అయిన డీజే టిల్లు సినిమాకు సీక్వెల్?గా రూపొందించిన సినిమా ఇది. యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ మూవీని డైరెక్టర్ మల్లిక్ రామ్ తెరకెక్కించారు.. ట్రైలర్, సాంగ్స్, టీజర్??తోనే క్యూరియాసిటిని పెంచేసిన మేకర్స్.. భారీ అంచనాల మధ్య టిల్లు స్క్వ్ సినిమాను రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. మార్చి 29న విడుదలైన ఈ మూవీ భారీగా వసూళ్లు రాబట్టింది. రిలీజ్ అయిన అతి తక్కువ సమయంలోనే దాదాపు రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్స్ క్రియేట్ చేసింది. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలతో మరింత క్రేజ్ సొంతం చేసుకున్నాడు హీరో సిద్ధూ. తనదైన డైలాగ్ డెలివరీ, మ్యానరిజంతో మరోసారి థియేటర్లలో జనాలను అలరించాడు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేశారు. ఇక ఈ సినిమా సూపర్ హిట్ కావడంతో ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే సినీ ప్రియుల నిరీక్షణకు తెర దించారు మేకర్స్. టిల్లు స్క్వ్ ఓటీటీ రిలీజ్ డేట్ పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. మూవీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టిల్లు స్క్వేర్ సినిమాను ఈనెలలోనే ఓటీటీలో రిలీజ్ చేయనున్నారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 26 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తెలుగుతోపాటు.. తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఈ సినిమాను అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా ప్రకటించింది నెట్ ఫ్లిక్స్. "చరిత్ర పునరావృతం కావడం సాధారణం. అదే టిల్లు వస్తే హిస్టరీ, మిస్టరీ, కెమిస్ట్రీ అన్నీ రిపీట్ అవుతాయి. అట్లుంటది టిల్లుతోని.. టిల్లు స్క్వేర్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీలో నెట్ ఫ్లిక్స్ లో ఏప్రిల్ 26న వస్తుంది" అంటూ రాసుకొచ్చింది. ఇక ఎట్టకేలకు టిల్లు స్క్వేర్ ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ రావడంతో మూవీ లవర్స్ ఖుషీ అవుతున్నారు.

# అలాంటివాళ్లకు ఇండస్ట్రీ సేఫ్ కాదు..



ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ప్రీతీ జింటా. మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని నటిగా ప్రశంసలు అందుకుంది . అలాగే హిందీ, తెలుగులో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. పెళ్ళి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటుంది ప్రీతీ జింటా. అలాగే కొన్నాళు ్లగా ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్ జట్టుకు సహయజమానిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి బ్యాక్రౌండ్ లేకుండా నటీనటులుగా గుర్తింపు తెచ్చుకునేందుకు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే అమ్మాయిలకు.. అబ్బాయిలకు బాలీవుడ్ అంత సేఫ్ కాదని అన్నారు. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. బాలీవుడ్ ఎలాంటి నేపథ్యం లేని అమ్మాయిలు లేదా అబ్బాయిలకు సురక్షితమైన ప్రదేశం కాదు. కేవలం ఫిల్మ్ బ్యాగ్రౌండ్ మాత్రమే కాదు.. ప్రముఖులతో పరిచయాలు కూడా ఉండాలి. ఎలాగైనా ఇండస్ట్రీలోని ప్రముఖులతో ఏదోకరకంగా పరిచయాలు ఉండాలి. అలాంటివాళ్లే ఇక్కడ రాణించగలరు. ఎందుకంటే ఇక్కడ ఏ పాత్ర ఇచ్చినా చేయడానికి ఎంతోమంది సిద్ధంగా ఉంటారు. వాళ్లందరినీ దాటుకుని అవకాశం మనవరకు రావాలంటే మనకు బ్యాగ్రౌండ్ ఉండాలి. లేదంటే రోడ్డు మధ్యలో నిల్చొని ఏ కారు ఢీకొంటుందోనని భయపడుతున్నట్లుగా ఉంటుంది" అన్నారు. హీరోయిన్ గా మంచి ఫాంలో ఉన్న సమయంలోనే 2016లో అమెరికాకు చెందిన జీన్ ను ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆమె చివరిసారిగా దేవోల్ తో కలిసి భయ్యాజీ చిత్రంలో నటించారు. వివాహం తర్వాత సినిమాలకు బ్రేక్ తీసుకున్న ప్రీతీ జింటా ఇప్పుడు ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్ జట్టుకు సహ యజమానిగా ఉన్నారు. ప్రీతి సరోగసి ద్వార కవలలకు జన్మనిచ్చింది. ఇండస్ట్రీలోకి తిరిగి రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీగా ఉంది.



# పొడవాటి జుట్టు..గడ్డంతో మహేశ్ బాబు

పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. 'గుంటూరు కారం' తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎంబి29గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం దుబాయ్ వెళ్లిన టీమ్.. తిరిగి హైదరాబాద్ చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలో మహేష్ బాబు లుక్ వైరలవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఎంబిగా గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి టీమ్ కసరత్తులు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను టీమ్ వేగవంతం చేసింది. ఈ ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం రీసెంట్‌గా టీమ్ దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆ పనులను ముగించుకుని ప్రస్తుతం టీమ్ అంతా హైదరాబాద్ వచ్చేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మహేష్ బాబుని చూసిన వారంతా.. 'ఏమున్నాడ్రా బాబు' అని, మరీ ముఖ్యంగా మహేష్ బాబు ఫ్యాన్స్ అయితే పండగ చేసుకుంటున్నారు.అంతేకాదు.. మహేష్ బాబు, రాజమౌళి ఈ వీడియోలో పక్కపక్కనే కనిపించడంతో.. త్వరలోనే సినిమాకు సంబంధించిన గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మహేష్ బాబు లుక్ టెస్ట్ నిమిత్తమే.. టీమ్ దుబాయ్ వెళ్లినట్లుగా ఈ మధ్య వార్తలు వైరల్ అయ్యాయి. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే రెండు మూడు టైటిల్స్ ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతానికైతే ఈ సినిమా ఓపెనింగ్ ఎప్పుడవుతుందా? అని అంతా వేచి చూస్తున్నారు. అతిత్వరలోనే.. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com